# తంటా తెచ్చిన తాంబూలం!

— అదూరి వెంకటసీతారామమూర్తి

ముందు ముక్క దిగారేసి సుందరం విసుక్కున్నాడు ఏ ముక్క పారేస్తేనే సీక్వెన్స్ పోతుందోనని అన్నిటి వంకా, ఆశగా చూస్తూ దేన్ని పారెయ్యడానికి మనస్కరించక ఆలోచిస్తున్నానునేను.

బయట ఎండ ఉధృతంగా వుంది- ఆ చెట్టు మీదున్న కాకి యీ చెట్టుమీదికి రావటం లేదు ఐప్ బండి వాడు వాకిట బండి తప్పుకు తప్ప వీధంతా నిర్మానుష్యంగా నిశ్శబ్దంగా వుంది.

ధైర్యంచేసి కళావర్ రాణిని రాజుముంచి విడదీసి సుందరానికెదురుగా పారేశాను.

వాడుకూడా ఆవితవంకో సారిచూసి అక్కర్లేనట్టు మూతిం పెట్టి పేకలోకి దిగేడు

సరిగ్గా అదే సమయంలో వచ్చింది లోపల్నించి కేక పేక ముందా తమ ఘుమ్మదా అన్నట్టు సుందరంగారి బామ్మగారు కూడ వీధిలో కొచ్చారు

ముక్క తీస్తున్న వాడల్లా ఆగిపోయి ఆవిడ వంక చూశాడు సుందరం.

చూడబ్బాయ్ పార్వతీశం- మీఆవిడేమిటో మాటా మంతి లేకుండా మధ్య గదిలో పడుకుండి పోయింది. ఒళ్ళంతా చెమటలుకూడా పట్టాయి. అందావిడ నన్నుద్దేశించి

ఏమైందో చూడు అన్నాడు సుందరం కంగారుగా

నాకు మొదట్లో అర్థం కాలేదు - ఆ తర్వాత అనుమాన మొచ్చి లేచి లోపలి కొచ్చాను.

మధ్య గదిలో కటిక నేలమీద ఒత్తిగిలి పడుకుంది మశాంత- సుందరంభార్య కాబోలు మశాంత ప్రక్కనే కూర్చుని విసనకర్రతో విసురు తోంది, చుట్టూ మూగిన పిల్లల్ని బయటకు పొమ్మని కేకేసి గుమ్మం దగ్గర నందికేసుళ్ళా కూర్చున్నారు బామ్మగారు

పరిస్థితి అర్థ మయిందినాకు- మరేం పర్వాలేదు బామ్మగారు కొంచెం మంచి నీళ్ళివ్వండి అదే సర్దుకుంటుంది అన్నా ను ఆమెవంక తిరిగి-

ఏమో బాబు అమ్మాయి అలా అయ్యేసరికి నాకుకాళ్ళలో వణుకు పుట్టుకొచ్చింది. ఇంతకి యిది ఏమిటంటావ్-ఇదే ప్రథమమా.యింతకు ముం

ఎప్పుడన్నా యిలా అయిందా అంటూ ప్రశ్నల వర్షం కురిపించిందావిడ- నేను నవ్వి ఊరుకున్నాను

బామ్మగారు కూడా ఏదో అర్థమైం దానిలా నవ్వి ఇదా సంగతీ అమ్మాయియన్నా చెప్పలేదు పోనీలే శుభం అన్నదావిడ-

నా గుండెల్లో రాయి పడింది. సన్న పార్థం చేసుకుంటున్నారు. బామ్మగారు. అంటూ తెలుగు సినిమాల్లోలా అరవా లనుకున్నాను. కానీ గొంతు విడక., లేదు బామ్మగారు. అదేం కాదు గానీ సుశీల ద్కి మామూలే అన్నాను నెమ్మదిగా-

ఆదేమిటి బాబూ- పోనీ యే డాక్టరు కన్నా చూపించ లేకపోయావూ- ఇలాంటి వాటిల్లో మనం అజాగ్రత్తగా వుండ కూడదు, అంటూ లేచి నా వెంటే నడవ లోకి వచ్చారు బామ్మగారు.

"చదువుకున్న వాడివి- నువ్వూ అలా వూరుకున్నావేమిట్రా ఈసారి సుందరం" కూడ మొదలెట్టేడు.- నేనింక దాచకుం డా వున్నదున్నట్లు చెప్పేయదల్చుకున్నా ను.

ఒపేవ్ తాయారూకి రసంటా ట్టుచ్చింది షేను వేసి కాసివ్వి మంచినీళ్ళయ్యి అమ్మాయికి" అంటూ వెనక్కి వెళ్ళి పోయారు. బామ్మగారు:

బతికాన్రా భగవంతుడా అనుకుని వీధి వరండాలో చేరి పేక ముక్కల్ని చేతిలోకి తీసుకున్నాను-

సుందరం ఏమనుకున్నాడో మరేం మాట్లాడలేదు.

ఆట జోరుగా సాగుతున్నా నాఆలో చనలు నన్ను వదలటం లేదు అసలెం దుకిలా అయ్యిందో అర్థం కాలేదు,

కొంత కొంతమంది కివాళ్ళకిష్ట మైన వస్తువే ఎప్పుడూ శత్రువుగా తయారౌతూ వస్తుంది

మా అక్కయ్య కొడుకు బుజ్జిగాడికి ఐస్క్రీమంటే ఎంతిష్టమో వాడికి అదం త శత్రువు అది తిన్న తర్వాత వారం రోజులు వరకూ వాడికి జలుబు వదలదు ఒకోక్కప్పుడు జ్వరం కూడా వస్తుంది

మా మామగారికి మవు పస్పు మామిడికాయ పచ్చడంటే ప్రాణం- సగం అన్నం దాంతోనే తినేస్తారు- మర్నాటికి కూడ మిగల్చమనిచెబుతారు. కానీ యేం లాభం; ఆ రాత్రి నుండి మరో నాలుగు రోజులవరకూ పట్టిన చెంబు వదలడు ఇక ఆయనగారి భార్య సంగతి అంటే మా అత్తగారు- వ్వయా నా సుశీల తల్లికి కందిగుండ, తెలగపిండి గుండ అంటే చచ్చేంత యిష్టం-అంటే చావటం యిష్టమని కాదు పైగా గుండవి గుండ అనకూడదట పొడుమనే అనాలిట అల్లసాని పెద్దన కూడ కంది పొడుమనే వాడాడట- ఇదంతా సుశీల వాదన

పోనీ యిష్టమైన అవిడ తిని పూరు కుంటుందా: అ రాత్రంతా రోకలి బండ లాగ చుట్టుకు పోడం-అంతేకాకుండా ఇంట్లో ఏవవన్నా సత్రకాయలాంటి కు ర్రాడు కప్పిస్తే సోడాకాయ తెచ్చేవరకూ చంపుకు తింటుంది. అంతలా కడుపు నొప్పితో బాధ పడకపోతే అది వేసుకో వడం మానెయ్యకాదూ అంటే అవిడికి కోపం.

ఆ దంపతుల పుత్రికా రత్నమే సుశీల

ఆమెకు తాంబూలమంటే ఎంతిష్టమో చెప్పలేం.కృష్ణ దేవరాయల కాలంలో అల్లసాని పెద్దనామాత్యుం వారి తాంబూలం వంటి కస్తూరీ జవ్వాది ఇత్యాది సుగంధ ద్రవ్యాలతో కూడినది కావాలనే కోరికగలది- కానీ ఐదు నిమిషాలు తాంబూలం దమిత్తే ఐదు గంటలు పక్కేస్తుంది

సుశీలకి తాంబూలమంటే ఎంతిష్టమో వేసుకున్నాక అంత బాధ పడుతుంది- గట్టి వక్క ఆకూ వేసుకుంటే చెక్కట్టి చెమటలు పోసి ఆయాసపడి అరగంట వరకు కళ్ళు తిరుగుతున్నాయనలేవలేక ఈ సంగతి మా పెళ్ళయిన కొత్తలోనే తెల్పింది. ఒక శ్రావణ శుక్రవారంనాడు పూజ చేసుకొని భోంచేసి పద్ధాగా తాంబూలం వేసుకొని ఆ సాయంత్రం వరకూ పక్కమీంచి లేవలేక ఏమయిందంటే చెప్పదు. చివరకు డాక్టర్ని పిలిపిస్తే వంచే అసలు విషయం బైట పెట్టింది.

ఇలా వుంటాయి యిష్టాలు. ఇటువంటివి సరిమంచిలో వ్యక్తమైతే కష్టమే.

సుందరంగారూ మాకో కూతురి బారసాల సందర్భంగా ఆరెవాడుయిటు బామ్మగారు ఒక్కలా పేక్కుతించే పోరి పెళ్ళయ్యాక ఒక్కమాటు కూడా వాళ్ళింట్లో భోంచేయలేదని నేనే సుశీలకి నచ్చచెప్పి బయల్దేరించాను

నామకరణ మహోత్సవమంతా జరిగి భోజనానికి కూర్చునే సరికి ఒంటిగంట యింది,

"అమ్మాయ్- నువ్వుకూడా కూర్చో" అంటూ సుశీలకు నా పక్కనే పీటవేశారు. బామ్మగారు, ఇతి కొంచా భగవంతుడా అనుకున్నాను, ఏందుకంటే సాధారణంగా యిటువంటి సందర్భాలలో బ్రాహ్మలకి, మగవాళ్ళకి పెట్టి వాళ్ళు లేచాక ఆడవాళ్ళు భోజనాలకు కూర్చుంటారు. పాపం వాళ్ళ భోజనాలయ్యే సరికి మగవాళ్ళకి కాఫీల టైం దాటి పోతుంది-

అసలే సుశీల అర్భకం మనిషి-పైగా కొత్త-బామ్మగారు నేననుకున్నంత పూర్వాచార పరాయణురాలు కాదు-

సుశీల మొహమాట పడబోతుంటే నేనే పడనివ్వక కూర్చోమని అడిగిమరీ అన్నీ వేయించేసరికి బామ్మగారు ఆనందంతో పుక్కిరి బిక్కిరైనంత పని చేశారు.

భోజనాలయ్యాక విస్తళ్ళు తీసేసని పని పిల్లకు పురమాయించి సుశీల చేతికి తమలపాకులూ వక్కలూ వున్న పళ్ళెన్ని అందిస్తూ "అబ్బాయి కిచ్చి నువ్వు వేసుకోమ్మా" అని దగ్గరే కూర్చున్నారు, బామ్మగారు.

సుశీల నావంక చూసింది_పరిస్థితి నా కర్థమైంది, ఈ విషయం వాళ్ళందరకి తెలియడం సుశీలతోపాటు నాకూ యిష్టంలేదు తెలియకుండానే యీ గండం గట్టెక్కించాలి అనుకున్నాను- ఇంతలోనే కొంప మునిగినట్లు నా కొద్దు- మీరేసుకుంటారా. అనేసింది సుశీల-

"అదేమిటమ్మాయ్_ నువ్వేసుకోకపోడమేమిటి" పైగా అబ్బాయిని వేసుకుం

టారాఅనిఅడుగుతావేం_కొత్త దంపతులు. తాంబూలాలేసుకుని ఎంచక్కా తుళ్ళుతూ వుండాలి, అంటూ వుపన్యాసం మొదలు పెట్టారు బామ్మగారు తాంబూలం జీర్ణశక్తిని పెంపొందిస్తుంద నీ వక్క, సున్నం, ఆకుల కలయిక ఎలా ఏర్పడిందో పూర్వపు వాళ్ళు ఎందుకు వేసుకునేవారో క్లాసుతీసుకు మరీ చెప్పారు బామ్మగారు.

ఇంతలో నాకూ ఓ ఆలోచన వచ్చింది.

"అవునుసుశీలా- బామ్మగారు చెప్పింది. అక్షరాలానిజం అయినా తాంబూలం వేసుకోకపోడమేమిటి- నువ్వు తమల పాకులకి సున్నంరాసి చిలకలు చేస్తూండు నేనిప్పుడేవస్తా" అని సుశీలతో చెప్పి లేచాను. సమయానికి సుందరం నా వెంట రానందుకు సంతోషించేను కానీ నేను వీధిగుమ్మం దాటుతూంటే బామ్మగారిమాటలు వినిపించాయి. "అన్నంతిన్న వెంటనే సిగరెట్లుకాల్చే వెధవ అలవాటు మంచింది కాదమ్మాయ్- అదేదో కేన్సర్ రోగంకూడా వస్తుందట సిగిరెట్లవలన" నాగుండెసగం క్రిందికి దిగింది. నాకు లేని దురలవాటును బామ్మగారు నానెత్తిన రుద్దుతుంటే సహించి వూరుకున్నాను-

తాంబూలాలేసుకున్నా మోచ్ అంటూ లక్కకాయల్లాంటి నోళ్ళు తెరచి బామ్మగారికి చూపించి నమ్మించి వీధిలో కొస్తుంటే మొగుడూ పెళ్ళానికి ప్రేమ లెక్కువే అంటూ ఇవిడగారు ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ముద్దలెగరేసింది.

గండం గడచి పోయింది. ఫర్వాలేద నుకున్నాను- కాపీ యిలా ఎలా జరిగిందో అర్థంకాలేదు,

"వెధవాలోచన మాని మక్క దిగరా" అన్నాడు సుందరం- మక్కదిగడం, వాడిఆట అయిపోవడంవాళ్ళ రెండు రూపాయల చిల్లరా వాడి జేబు కు జారిపోవడం క్షణంలో జరిగి పోయాయి-

"నాన్న నాన్న నేనూ ఆడతా" అంటూ వచ్చాడు సుందరం గారి పెద్ద కొడుకు- ఏడేళ్ళుంటాయి వాడికి- డబ్బులు చూసి పరిగెత్తుకొచ్చాడు - చన వెధవా నువ్విలాంటి వెధవాటలు ఆడకూడదు కసురుకున్నాడు సుందరం

మరి నువ్వాడొచ్చేమిటి అంటూ పేం దీశాడు వాడు అప్పటి వరకూ వనిగట్టి సంగతి నాతోపాటు సుందరంకూడ తమ క్కన్నాడు- వాడి నోట్లో నట రాని కుండా అడ్డుపడేటంత కిళ్ళీవుంది - పైగా యాలకులు పచ్చకర్పూరం వాసన కమ్మగా కొడుతోంది

"ఇదెక్కడిదిరా నీకు అడిగాడు సుందరం.

నా కంతా అర్థమైపోయింది-

అత్త ఇచ్చింది అన్నాడు వాడు-

చప్ వెధవా- మిఠాయి కిళ్ళీ మనిం ట్లో ఎక్కడిదిరా? ఎవరిచ్చారు నిజం చెప్పు గర్జించాడు సుందరం- కుర్రాడిని పంపించేసి అసలు సంగతి నాలుగు ముక్కల్లో చెప్పాను సుందరానికి- ఇక చూస్కోండి- సుందరం నవ్వాపుకోలేక పోయాడు_ కడుపు చెక్కలయ్యేట్టు ఒక

జయశ్రీ

# పచ్చప్యాంటు

—దాసరి శ్రీనివాసరావు

సాంబు ఆశగా చూస్తున్నాడా ప్యాంటుని ఎందుకో చూస్తున్నకొలందీ మరీ మరీ చూడాలనిపిస్తే ఆ పచ్చ ప్యాంటుని కొనుక్కోవాలనుకున్నాడు.

కానీ ఇంట్లో పరిస్థితులు గుర్తుకొచ్చాయి. సాంబుకి. రెక్కాడితే గానీ డొక్కాడని బ్రతుకులు తమవి, మరెలా? రోజంతా కష్టపడి సంపాదించేది ఏమిటో, ఏదో, వచ్చిన డబ్బంతా తప్పని గుంజుకుంటాడు తన తండ్రి.

సాంబు, వాడి అన్న కిష్టిగాడు, వాళ్ళమ్మ, వాళ్ళ నాన్న అందరూ సంపాదిస్తారు. అయితే మాత్రం వచ్చిన డబ్బంతా ఆ కల్లు, సారాయిలకే అంకితం చేస్తాడు, తన తండ్రి. తను, అన్నయ్య కష్టపడి సంపాదించిన

---

టే నవ్వు?

అసలు జరిగిందేమిటంటే- తాంబూలమంటే పడదుగాని సుశీలకి మిఠాయి కిళ్ళీ వేసుకుంటే పర్వాలేదు. రెంటికి పెద్ద తేడా లేక పోయినా కిళ్ళీలో అదనంగా వేసే సుగంధ ద్రవ్యాలే అందుకు కారణమై యుంటాయి-

బామ్మగారి బలవంతం వల్ల ఎలాగూ తినక తప్పదుకదాని సుశీలకు మాత్రం కమ్మని కిళ్ళీ ఒకటి కట్టించి ఎవరూ చూడకుండా జేబులో పెట్టుకు తీసుకొచ్చి ఎవరూ చూడకుండానే తాంబూలాల పళ్ళెంలో పెట్టేను-

ఈ మధ్యలో ఏమైందో యేమిటో కట్టించి తెచ్చిన కిళ్ళీ మాత్రం సుందరవి గాడి కొడుకు పరమైంది- కిళ్ళీ అనుకుని వేసుకున్న తాంబూలం సుశీలకు కిక్కియిచ్చి పడిపోయేలా చేసింది.

ఈ సంగతి తెల్సిన బామ్మగారు ఒకటే నవ్వు-బోడి నవ్వు- పైగా సుందరంగాడి కొడుకు నెత్తుకొని ముద్దులు: వెధవది ఒళ్ళు మండింది.— చెప్పతెం సుశీల చిన్నబుచ్చుకుంది-

అప్పట్నుంచి ఎవరింటికి భోజనాలకెళ్ళినా మేం కట్టించుకుని జేబులో వుంచుకుని భోజనాలైన వెంటనే మా డోకంటికి తెలియకుండా వేసుకోవటం మొదలెట్టాం